విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
సోమవారం 09 సెప్టెంబర్ 2024
8 పేజీలు

పెసర్లంక అరవింద వారధి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా నది

- కృష్ణానదికి 4.5 లక్షల క్యూసెక్కుల ప్రవాహం
- జిల్లాలో నీట మునగనున్న 13 ఆవాస ప్రాంతాలు
- రెండో ప్రమాద హెచ్చరికలు జారీ
- లంక గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి
- అధికారులు కేటాయించిన ప్రదేశాల్లోనే ఉండాలి
- కలెక్టర్ వెంకట మురళి సూచన
- భయం గుప్పెట్లో బిక్కు బిక్కుమంటున్న జనం

లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్

ముంచుకొస్తున్న వరద ముప్పు

విశాలాంధ్ర - బాపట్ల/కొల్లూరు: వరద ప్రమాదం ముంచుకొస్తుందని,లంక గ్రామాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విజ్ఞప్తి చేశారు.కొల్లూరు మండలంలోని ఆవుల వారిపాలెం, సుగుణలంక,నక్క పాయ, ఈపురుపాలెం, పెసర్లంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. వరద నుంచి లంక గ్రామాలు తేరుకోకముందే మరోసారి వరద వస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే రెండో హెచ్చరిక జారీ అయ్యిందని గ్రామాల ప్రజలకు తెలిపారు. యుద్ధప్రాతి పదికన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు రావాలని కోరారు. ఎలాంటి ప్రాణహాని జరగకుండా అందరూ సహకరిం చాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం కొరకు లంక గ్రామాలలోని ప్రజలు నీళ్లలోకి ఎవరూ వెళ్లరాదన్నారు. మీ సామానులు భద్రంగా చేసుకోవాలని సూచించారు. అలాగే పశువులను ఎత్తైన ప్రాంతాలలో భద్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో వాగులు, చప్టా, రహదారులను పరిశీలించారు. వరద విపత్తులో ప్రాణాలకు నష్టం వాటిల్లరాదని, అందరూ సహ కరించాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు, క్షేత్రస్థాయి ఉద్యోగులంతా ఏ గ్రామాలకు కేటాయించారో అక్కడే ఉండాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన విధులు నిర్వహించాలని, ఆ ప్రాంతాలకు తక్షణమే చేరు కోవాలన్నారు. పార్లమెంటులో రూపొందించిన 2005 విపత్తు నిర్వహణ చట్టం 50 సెక్షన్ 55 తక్షణమే అమలులోకి వస్తుందన్నారు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అధికారులంతా గత వారం మాదిరిగానే యధావిధిగా విధుల్లో కొనసాగాలన్నారు. వైద్య బృందాలు తక్షణమే అక్కడికి వైద్యం అందించేలా చూడాలన్నారు.సర్వే బృందాలు ఆయా గ్రామాలలోనే పనిచేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైన జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, వాటి కొరకు డీజిల్ సమకూర్చుకోవాలన్నారు. వరద హెచ్చరిక నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్ తెలిపారు. నిత్యవసర సరుకులు డీఎస్ఓ సిద్ధం చేసుకోవాలన్నారు. బోట్లు సిద్ధంగా ఉంచాలని మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు.విద్యుత్ తొలగింపు పునరుద్ధరణ జనరేటర్ల ఏర్పాటుపై విద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పునరావాస కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు.

- వరద ముప్పు లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయి సచివాలయాల స్థాయి అధికారులు సర్పంచులతో ఆయన మిగతా 2 లో ...

ఆహారంలో నాణ్యత ముఖ్యం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : వరద ప్రభావిత ప్రజలకు పంపించే భోజన విషయంలో నాణ్యత అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విజయవాడ పంపించడం కోసం ఆహారాన్ని తయారు చేస్తున్న ఏ-1 కన్వెన్షన్ హాలు, ఆర్యభవన్‌లను ఆదివారం ఆమె సందర్శించారు. ఆహారం తయారు చేస్తున్న ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూచి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం కూడా జిల్లా నుంచి 1,30,000 ఆహార ప్యాకెట్లను పంపించేలా చర్యలు తీసు కున్నట్లు ఆహార పంపిణీ పర్యవేక్షణ బాధ్యులైన పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ కలెక్టరుకు వివరించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కోసం పులిహోర, వెజిటబుల్ బిర్యాని ప్యాకెట్లను, తాగునీటి బాటిళ్ళను పంపుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

60 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం 3 లో..

పటిష్ట భద్రత

వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : వినాయక చవితి ఉత్సవాల అనంతరం విగ్రహ నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను ఆదివారం జిల్లా ఎస్పీ దామోదర్ పోలీసు అధికారులతో కలిసి సందర్శించి అక్కడ చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సజావుగా సాగిపోయేందుకు వీలుగా తీరంలోని పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు చేసేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, నిమజ్జన సమయంలో భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా చూడాలని, నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

గజఈతగాళ్ల కు జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకమైన టీ షర్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియకు పోలీసు శాఖపరంగా అన్ని భద్రత, బందోబస్త్ చర్యలు తీసుకున్నామని, భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులతో పాటు మెరైన్ పోలీసులను సేవలందిస్తారని, గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని, నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు.

రోటరి క్లబ్ సహకారం గొప్పది

జిల్లా కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : రోటరీ క్లబ్ సహకారం గొప్పదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సహాయక చర్యలను కలెక్టర్ అభినందించారు. ఈపురులంక గ్రామాలలోని 1,690 మందికి బియ్యం,కందిపప్పు, గోధుమ రవ్వ, బొంబాయి రవ్వ, నూనె, కారం, పసుపు, బంగాళదుంప, ఉల్లిపాయలు, బిస్కెట్లు తదితరమైన 16 వస్తువులు అందించడం గొప్ప సహాయం అన్నారు. పిడుగురాళ్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 110 క్లబ్బులు కలిసి 20 లక్షలు విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్,రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్,రోటరీ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన డీఎస్పీ

విశాలాంధ్ర - రేపల్లె : వినాయక చవితి సందర్భంగా పెనుమూడి కృష్ణనది వినాయకుడి నిమజ్జనానికి వచ్చే ప్రదేశాన్ని రేపల్లె డివిజన్ డిఎస్పి మురళీకృష్ణతో కలిసి ఆదివారం టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాల నిర్వాహకులు కృష్ణ నదిలో దిగకుండా వారధి పైనుండే విగ్రహాలను కృష్ణా నదిలో నిమజ్జనం చేసే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిమజ్జనం ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఆర్ఐ రాంబాబు, రూరల్ సీఐ సురేష్ బాబు, టిడిపి నాయకులు మురళీధర్ రావు, తాత ఏడుకొండలు, ధర్మతేజ, సాయికుమార్, న్యాయవాది ఉప్పాల శ్రీనివాసరావు, పెనుమూడి రావి అనంతవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కొక్కిలిగడ్డ ధనంజయ రావు, శ్రీనివాస రావు, అర్జున్ రావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం వాసవి కళ్యాణ మండపం నందు అత్యంత వైభవంగా జరిగింది. అధ్యక్షులుగా ఊటుకూరి రామ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా అర్వపల్లి హను మంతరావు, ఉపాధ్యక్షులుగా గార్లపాటి శ్రీనివాసరావు,లీగల్ కన్వీనర్‌గా చిన్ని వీరయ్య, కన్వీనర్‌గా గోపు శ్రీనివాసరావు కార్య వర్గ సభ్యులుగా మద్ది శ్రీనివాసరావు తదితరులు చేత దేవస్థానం మాజీ అధ్యక్షులు సింగరకొండ శ్రీప్రసన్నాంజ నేయస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.

విద్యార్థులకు అన్నదానం

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కురిచేటి వెంకటసుబ్బారావు శ్రీమతి స్వర్గీయ అలేఖ్య జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరి మురళీసుధాకర్, పాఠశాల హెచ్ఎం, పూనూరి ఆరోగ్యం పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం వాడరేవు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాడరేవు గ్రామంలో టూరిజం అభివృద్ధి చేస్తామని తెలిపారు. యాత్రికులకు మెరుగైన సదుపాయాల కల్పన కోసం కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నట్లు తెలిపారు. చీరాలకు సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరమని, దానిని అభివృద్ధి చేయడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం చీరాలలోని పాపరాజుతోట, వివిధ ప్రాంతాలలో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు వేద ఆశీర్వచనం అందించారు.

ఈ కార్యక్రమంలలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకచవితి పూజలు

విశాలాంధ్ర - రేపల్లె : వినాయకచవితి మహోత్సవాలు సందర్భంగా రేపల్లె నియోజకవర్గంలోని పలు మండపాలను కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కమతం సాంబశివరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపల్లె ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద శివ గణేష్ యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం సందర్శించి, టెంకాయ కొట్టి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంతర్భంగా కమతం సాంబశివరావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో రేపల్లె ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న వేలాది మంది అయ్యప్ప స్వాములతో పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తూ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా జరిపించడం సంతోషదాయకమన్నారు.ముఖ్యంగా యువత కోసమే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. పెనుమూడి రామాలయం వద్ద జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కమతం సాంబశివరావు సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పిరాట్లంక గ్రామం రామాలయం,పిరాట్లంక గ్రామ కంతం రామాలయం, పిరాట్లంక పల్లెపాలెం ఆంజనేయ స్వామి గుడి వద్ద, పల్లెపాలెం కాలనీ,చెన్నుపల్లి వారి పాలెం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె టౌన్ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్, దేవగిరి శంకర్,కందుల బ్రహ్మచింతరాజు, తోట వెంకటరావు, గొట్టిముక్కల సత్యనారాయణ, తోట లంకేశ్వరావు,దామెర్ల రమేష్, తోట చందు, భోగాది వెంకటేశ్వరరావు,దండా నాగేశ్వరరావు,బర్మా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే 'ఆమంచి'

విశాలాంధ్ర - చీరాల : కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ నియమితులయ్యారు. 2009లో చీరాల నుండి కాంగ్రెస్ శాసనసభ్యునిగా ఎన్నికైన ఆమంచి కృష్ణమోహన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా పని చేశారు. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి కాంగ్రెస్ ను విబేదించి పార్టీకి రాజీనామా చేసి చీరాల నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ,టీడీపీ అభ్యర్థి పోతుల సునీత పై శాసనసభ్యునిగా గెలుపొంది అప్పటి అధికార పార్టీ పిలుపు మేరకు తెలుగు దేశంలో చేరారు.2019 ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీ తీరు నచ్చక వైసీపీలో చేరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కరణం బలరామ కృష్ణ మూర్తి పై ఓటమి చెందారు.అనంతరం రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసీపీ పర్చూరు నియోజకవర్గం ఇంచార్జిగా పని చేశారు. 2024ఎన్నికల్లో వైసీపీ చీరాల నియోజకవర్గం సీటు నిరాకరించినదనే కారణంతో కాంగ్రెస్ లో చేరి చీరాల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 40 వేల పైచిలుకు ఓట్లతో తృతీయ స్థానంలో నిలిచారు. ఆమంచి కృష్ణ మోహన్ రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీలోనే ప్రారంభమయ్యింది వేటపాలెం జెడ్పీటీసీ గా ఎంపీపీగా కాంగ్రెస్ లో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆమంచి తిరిగి సొంతగూటికి చేరడం,తాజాగా కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా నియమితులవడం పట్ల ఆయన అనుచరులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రేపల్లె : వినాయక పూజ కార్యక్రమాలకు చెరువులో ఉండే కలువ పువ్వులతో గణేష్ ను పూజిద్దామని చెరువులో దిగి నీటిలో మునిగిపోయి ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి సంఘటన చోటు చేసుకుంది. రేపల్లె పట్టణంలోని 27వ వార్డుకు చెందిన కొలుసు సుబ్బారావు (45) ఆదివారం ఉదయం నగరం మండలం చిలకాలవారిపాలెం వద్ద ఉన్న చెరువులోని కలువ పూల కోసం చెరువులో దిగి ఊపిరాడక వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఇతనికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన కొలుసు సుబ్బారావు మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వం వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు.

నంది పురస్కారం అందుకున్న పుట్టంరాజు

విశాలాంధ్ర-అద్దంకి : సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అభిలాషా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అద్దంకి పట్టణానికి చెందిన సాహితీ వేత్త విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విద్యారంగంలో విశేష కృషి చేసిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని నంది పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్లు ప్రొ.సీహెచ్, అప్పారావు, ప్రొ.ఉమ, టిటిడి మాజీ డైరెక్టర్ భూమన్న ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ బాధ్యులు టి,యోగేష్, డా,యస్, సరోజమ్మ, ఖాదర్ బాషా, కె,విజిత తదితరులు పాల్గొన్నారు.

ముంచుకొస్తున్న వరద ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణానది వరద ప్రవాహం 5.5 లక్షల క్యూసెక్కులకు చేరడంతో రివర్ కన్జర్వేటర్స్ నుంచి రెండవ హెచ్చరిక జారీ అయిందని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. 3.5 లక్షల క్యూసెక్కులకు పెసర్లంక, ఆవులవారిపాలెం, గాజుల్లంక మూడు లంక గ్రామాలు నీట మునుగుతాయని తెలిపారు. ప్రస్తుతం రెండవ హెచ్చరికతో 13 ఆవాస ప్రాంతాలు నీట మునుగుతాయన్నారు.ఎనిమిది లక్షల దాటితే 24 ఆవాస ప్రాంతాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు.ఆ ప్రాంతాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విస్తృత ప్రచారం చేయాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం చేయడానికి నీళ్లలోకి ఎవరు వెళ్ళరాదని హెచ్చరించారు. గర్భిణులు,వృద్ధులు, బాలింతలు, చిన్నారులు,క్యాన్సర్, గుండె జబ్బులు ఉన్న వారందరినీ యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు,జిల్లా అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, మండల,గ్రామ సచివాలయాల అధికారులు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

60 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-కురిచేడు : పేదలకు అందవలసిన రేషన్ బియ్యం ఇంకా పూర్తిగా పంపిణీ కాలేదు. కానీ రేషన్ మాఫియా మాత్రం రేషన్ షాపులపై పడి అందిన కాడికి దోసుకుంటున్నారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి గెలిచిన తరువాత ప్రతి పేదవారికి కూడు గూడు గుడ్డ ఉండాలని మంచి దృఢకల్పముతో అప్పట్లో రామారావు రేషన్ షాపుల ద్వారా కిలో బియ్యం రెండు రూపాయల పథకం ప్రవేశపెట్టి పేదల కడుపు నింపిన మహా మనిషిగా నిలిచిపోయిన తరువాత ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ఈ పథకం అప్పటినుండి ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో కొంతమంది పార్టీల అండ చూసుకొని రేషన్ బియ్యం దందాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేకనకొండ గ్రామంలో ప్రభుత్వం అందించిన రేషన్ షాప్ బియ్యమును పేదలకు ఇంకా పూర్తిగా పంపిణీ కాకముందే మాఫియా మాత్రం రేషన్ షాపుల పై పడి అందిన కాడికి దోసుకుంటున్నారు. గ్రామ శివారులో అక్రమ రేషన్ తరలిస్తున్నారని సమాచారంతో స్థానిక పోలీసులు అప్రమత్తమై అక్రమముగా తరలిస్తున్న టాటా మ్యాజిక్ వాహనంలో 60 బస్తాలు 30 కింటలు రేషన్ బియ్యం పట్టుకున్నారు. పట్టుబడిన వాహనంతో సహా స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు గత మూడు నెలల నుండి కురిచేడు మండలంలో అక్రమ రేషన్ దందా గుట్టుగా సాగుతుంది ఈ రేషన్ బియ్యము వినుకొండ దర్శి ప్రముఖ మిల్లులకు చేరుతున్నాయని విశ్వసనీయ సమాచారం. పేదలకు అందవలసిన రేషన్ బియ్యం పంపిణీ పూర్తి చేపట్ట కుండానే ఇలా అక్రమముగా తరలి వెళ్ళటం పై ప్రజలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి గోతాలు మార్చకుండానే యదేచ్చగా రేషన్ తరలింపు పై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా రేషన్ బియ్యం పై అధికారులు ఉక్కు పాదం మోపి అక్రమ దొందాకు ముగింపు పలకాలని గ్రామ ప్రజలు చెప్పుకోవడం చర్చనియాంశంగా మారింది.

మండపాల్లో కొలువు దీరిన బొజ్జ గణపయ్యలు

విశాలాంధ్ర-పామూరు : వినాయక చవితి సందర్భంగా అన్ని పంచాయతీలలో గణేష్ విగ్రహాలు మండపాల్లో కొలువుదీరి భక్తుల నుండి నిత్య పూజలు అందుకుంటున్నాయి. మండల కేంద్రమైన పామూరు పట్టణంలో 20 కి పైగా మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాల వద్ద పూజతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. మూడో రోజు సోమవారం పలు మండపాలు వద్ద అన్నదానాలు నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐదోవ రోజు 11వ తేదీన నిమజ్జన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జరుపు కునేందుకు భక్తులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వినాయక మండపాల కమిటీ సభ్యులతో సిఐ భీమా నాయక్ ఆదివారం సమావేశం నిర్వహించి హెచ్చరికలు జారీ చేశారు. నిమజ్జన కార్యక్రమంలో డీజేలు పెట్టరాదని, పెద్ద పెద్ద శబ్దాలతో బావాసంచా పేల్చరాదన్నారు. అభంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీలే బాధ్యతలు తీసుకోవాలన్నారు.

డీజేలు, బాణా సంచా వద్దు

సీఐ భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు : 11వ తేదీ పామూరు పట్టణంలో జరుగు వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సిఐ భీమా నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వినాయక మండపాల కమిటీలతో సమావేశంను సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మద్యం సేవించరాదని, డీజే లు పెట్టరాదని, బాణసంచా క్కాల్చరాదన్నారు. నిమజ్జనం జరుగు ప్రదేశమునకు క్రమ పద్ధతిలో తమ వాహనాలను విగ్రహాలను తరలించాలన్నారు. ఘర్షణలకు తావు లేకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో ముగించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆదివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించను ఇంచార్జ్ ఎస్ఐ వెంకట రాజేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'వినాయక చవితి' నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకున్న వారు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని ఎస్ఐ వై నాగరాజు తెలిపారు. మండలంలోని సింగనపాలెం గ్రామంలో ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. సందర్భంగా ఆయన కమిటీ వారితో మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐక్యంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామంలో ఊరేగింపు సందర్భంగా ఇతరులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కార్యక్రమాలు నిర్వహించు కోవాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాడవాడల వెలసిన గణనాథుడు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలో ఉన్న 15 పంచాయతీ గ్రామాలలో సుమారు 20 మండపాలలో గణనాథులు వెలసి పూజలు అందుకుంటున్నారు. శనివారం వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలలో గణనాథులు కొలువుదీరి ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. గ్రామాలలో ఉత్సాహంతో చందాలు వేసుకుని గణనాథుని నిలిపారు. పెద్దలు పిల్లలు ఎంతో సంతోషంతో కేరింతలతో వినాయక చవితి పండుగను ఘనంగా మండలంలో జరుపు తున్నారు.

'మీ కోసం' తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే మీకోసం కార్యక్రమాన్ని ఈనెల తొమ్మిదవ తేదీ సోమవారం నాడు తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ప్రకటించారు. వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది విజయవాడ వెళ్లారని, ఈ నేపథ్యంలో " మీకోసం " కార్యక్రమాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, దూర ప్రాంతాల నుంచి ఎవరూ ఒంగోలు రావద్దని కలెక్టర్ సూచించారు.

సీఎం సహాయ నిధికి రూ.10 లక్షలు అందజేసిన కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : తుఫాన్ ప్రభావంతో జలమయమైన విజయవాడ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను చూసి బాధితులకు తన వంతు సహాయం చేసి ఆదుకోవాలన్న సంకల్పంతో పామూరు మండలానికి చెందిన పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు 10 లక్షల భూరి విరాళాన్ని ప్రకటించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వయముగా వరద బాధితుల కు సహాయ కార్యక్రమాల్లో తన మిత్రులతో కలసి పాల్గొంటున్న జనార్దన్ రావు వరద బాధితుల పరిస్థితులను చూసి చలించిపోయాడు. తను ప్రకటించిన పది లక్షల రూపాయలు చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ సైదా నియామకం

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పొదిలి పట్టణానికి చెందిన షేక్ సైదాను నియమిస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే.సి.వేణుగోపాల్ జాబితాను ఆదివారం విడుదల చేశారు. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ పార్టీ కష్టకాలంలో వెన్నుదన్నుగా నిలిచి పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ముందుండి నిర్వహించిన షేక్ సైదాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమకంపట్ల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధు వర్గం అలాగే వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో మార్కాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా సైదా పోటీ చేశారు. 2010 సంవత్సరంలో కాంగ్రెస్లో చేరిన సైదా పార్టీలో జిల్లా అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా, గత కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలు బాధ్యతలు నిర్వహించి రాష్ట్రంలో, జిల్లాలో పార్టీ పురోభివృద్ధికి విశేష కృషి చేశారు. మార్కాపురం జిల్లా సాధన కోసం అన్ని రాజకీయ పక్షాలను, ప్రజా సంఘాలను ఏకం చేసి మార్కాపురం కేంద్రంగా మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి, కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కలిపి పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయాలని దాదాపు 65 రోజులు పాటు మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ గా ఉండి జిల్లా వ్యాప్తంగా పర్యటించి పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి గత మూడు దశాబ్దాలుగా ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంత రించుకున్న వ్యక్తి షేక్ సైదా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000-2003 వరకు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్గా పనిచేశారు.

దేశిరెడ్డిపల్లికి వినాయకుడి విగ్రహం అందించిన ఎస్పీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని దేశిరెడ్డిపల్లి గ్రామానికి బొజ్జ గణపయ్య విగ్రహాన్ని జిల్లా ఎస్పీ దామోదర్ శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన యువకులు వినాయక చవితి వేడుకలకు విగ్రహాన్ని ట్రాక్టర్‌పై మార్కాపురం నుండి తెస్తుండగా దేవరాజుగట్టు జంక్షన్‌లో వెనుక నుండి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో 11మంది యువకులు తీవ్ర గాయ పడ్డారు. ఈ విశాద ఘటనతో పండుగను గ్రామస్తులు విరమించుకున్నారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన యర్రగొండపాలెం సీఐ సిహెచ్ ప్రభాకర్ సమాచారంతో చలించిన ఎస్పీ గ్రామంలో పండుగను సంతోషంగా జరుపు కోవాలంటూ నూతన వినాయక విగ్రహాన్ని పంపించారు. యువకులు గాయాల పాలైన సంఘటన తమకు విశాదం నింపినా, ఎస్పీ తమపై చూపిన ఆదరాభిమానం సంతోషాన్ని నింపిందంటూ గ్రామస్తులు ఎస్పీ దామోదర్, సీఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా వినాయక చవితి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక బీసీ బాలుర హాస్టల్‌లో ఈ ఏడాది విద్యార్థులు కొబ్బరి మట్టలతో అందంగా పందిరి వేసి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వార్డెన్ భూమా సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి పత్రి సమర్పించి ఉండ్రాళ్లను నైవేద్యంగా అర్పించారు. తాము చదువులో రాణించాలని వినాయకుని ముందు పుస్తకాలను ఉంచి ప్రార్థించారు. తమ వార్డెన్ సురేష్, పలువురి సహకారంతో నెలకొల్పిన గణపయ్యను మూడు రోజుల పాటు పూజలు చేసి సోమవారం నీటిలో నిమజ్జనం చేస్తామంటూ బాలురు తెలిపారు. దీంతో ఈ ఏడాది బీసీ హాస్టల్‌లో పండగ వాతావరణం నెలకొని బాలురలో నూతన ఉత్సాహం నింపింది. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

గణపతి మట్టి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర - కురిచేడు : స్థానిక రామాలయం వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1000 గణపతి మట్టి విగ్రహాలు గ్రామస్తులకు ఉచితముగా శనివారం పంపిణీ చేశారు. వావిలాల వెంకటేశ్వర్ రెడ్డి రైల్వే కాంట్రాక్టర్ హైదరాబాద్ లైన్స్ క్లబ్ వారికి అందించగా లయన్స్ క్లబ్ వారు గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ అధ్యక్షులు జేబీ రామారావు లైన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణరావు కార్యదర్శి రామకృష్ణ ట్రెజరర్ పి ప్రసాద్ రావు గ్రంథిశిల నాగరాజు పోలేపల్లి అనంత వెంకట లక్ష్మీనారాయణ డైరెక్టర్లు ఎలిశెట్టి రంగనాయకులు ఇందూరి వెంకట నర్సారెడ్డి వంకాయలు పాటి శ్రీను సూరే నాసరయ్య గుప్తా కొప్పురావూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-శింగరాయకొండ : అంబేద్కర్ ఆశయ సాధన కోసం పునరంకితమవ్వాలని ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం శానంపూడిలో రామకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కరన్నారు. అంబేద్కర్ గారికి నిజమైన నివాళి ఆయన ఆలోచనలను రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అంబేద్కరని, ఆచరించడమేనన్నారు. కులం, మతం, ప్రాంతం, భాషతో సంబంధము లేకుండా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయి అంటే అది ఆయన చలవేనన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు బీసీ కాలనీలో (ముదిరాజ్) ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా ప్రారంభించారు. మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో ఉత్సవ కమిటీల సభ్యులు గణనాథుడిని ప్రతిష్టించారు. పలు మండపాల లో భక్తు లు గణనాథుడికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఏ వీధిలో చూసిన గణనాథుడి మండపాలతో కళకళలాడుతున్నాయి. పుల్లలచెరువు మండ లంలో గణేష్ ని విగ్రహాలు ఏర్పాటుచేసిన మండపాల్లో వివిధ ప్రత్యేక ఆకృతుల్లో ఉన్న గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఈ విగ్రహాలను దర్శించుకొని పూజలు నిర్వహించేందుకు మహిళ భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఉదయం రాత్రికి భజన కార్యక్రమంలో ఆ ఘననాధునికి జేజేలు పలికి తన్మయత్వం పొందుతున్నారు .రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వా హకులు ఏర్పాటు చేస్తున్నారు. వినాయక చవితి పర్వదినంను పురస్కరిం చుకొని మండలంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహిం చారు. చవితి సందర్భంగా గ్రామంలో ఉదయం నుండే పండుగ సందడి నేలకుంది. ఉద యం నుండే యువకులు పత్రి కో సం గ్రామంలో సందడి చేశారు. సర్వాంగసుందరంగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపాలలో భక్తులు పూజలు నిర్వహించారు. వినాయక చవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకు న్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలని, పాడిపంటలు సంవృద్ధిగా పండాలని కోరుకుంటూ ప్రజలు గణపతికి పూజలు నిర్వహించారు గణేష్ ని పూజ కార్యక్రమాలను 5 రోజుల ఏర్పాటు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన వేడుకలు శనివారం వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కొనకనమిట్ల, నాగరాజు కుంట, గొట్లగట్టు, నాయుడుపేట పెదారి కట్ల, చిన్నారికట్ల, చినమనగుండం, కాట్రగుంట నాగంపల్లి, గార్లదిన్నె, తువ్వపాడు చిన్న మన గుండం, పాతపాడు నాగిరెడ్డిపల్లి, సిద్దవరం గ్రామాలలో దేవాలయాల వద్ద ప్రత్యేకంగా శామ్యానాలు ఏర్పాటు చేసి వినాయకుడి విగ్రహాలు ఉంచి పూలు పండు పత్రి పెట్టి పూజలు చేశారు. చల్లంగా చూడు ఉండ్రాళ్ళయ్య అంటూ వేడుకున్నారు. జై గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు చేశారు. గొట్లగట్టు గ్రామంలో రాత్రికి సత్య హరిచంద్ర నాటకం నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వర్గీకరణ ఫలాలను అందించాలి

విశాలాంధ్ర-పొదిలి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తో సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణ ఫలాలను, మాదిగ జాతికి అందేలా మాదిగ ఉద్యోగుల గ్రామాల్లో జాతిని చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు దేవరపల్లి భిక్షాల మాదిగ పిలుపునిచ్చారు. శనివారం పొదిలిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న 21 మంది మాదిగ ఉపాధ్యాయ రత్నాలకు, జరిగిన సన్మాన కార్యక్రమ సభలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఈ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు బొంత యేసుదాసు మాదిగ మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ ఉద్యమాలలో ఎం ఇ ఎఫ్ ఉద్యోగులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కత్తి ఐజక్ మాదిగ మాట్లాడుతూ ఎంఈఎఫ్ ఉద్యోగులు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి సమస్య ఎవరికి వచ్చినా అందరూ కలిసికట్టుగా కదిలి రావాలన్నారు. గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ జయశ్రీ మాట్లాడుతూ విద్య అనేది ఆయుధం లాంటిదని పదిమందికి ఉపయోగపడేలా జాతి బిడ్డలను చదువులలో రాణించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ట్రెజరర్ జాలయ్య పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం ఎంఈఎఫ్ పొదిలి యూనిట్ ఆధ్వర్యంలో, జిల్లాలో ఉత్తమ అవార్డులు అందుకున్న మాదిగ ఉపాధ్యాయులు, తాళ్లూరి రామారావు,పులుకూరి మెరిసిన బాబు, తాతపూడి రతన్ బాబు, ఎం రవీంద్ర ప్రసాద్ ,కొత్తపల్లి సుజాత, జయ వరప్రసాద్, విజయ్ కుమార్, శైలజ, రాహేలమ్మ, సువార్తమ్మ, మంద భాస్కర్, ప్రదీప్ కుమార్, జ్యోతి నిర్మలకు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు శేషయ్య పొదిలి యూనిట్ ఎం ఈ ఎఫ్ నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరద ముంపు గ్రామాలకు బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : వరద ముంపు గ్రామాలకు సాయం అందించేందుకు కర్లపాలెం మండల సమాఖ్య కార్యాలయం ఆదివారం సేకరించిన బియ్యం వాహనాన్ని స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కర్లపాలెం ఎ.పి.ఎం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన రేపల్లె మండలంలోని సముద్ర తీర ప్రాంతాలైన రావి అనంతవరం,పల్లిపాలెం గ్రామాలకు రూ. 1,12,500 విలువ చేసే బియ్యాన్ని పంపిణీ చేయటానికి సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదబాధితుల అందించే సహాయం దైవ సేవతో సమానమన్నారు. కర్లపాలెం మండల సమాఖ్య వివోఏలు వెలుగు సిబ్బంది యూనియన్ బ్యాంకు చైతన్య గోదావరి బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది వరద బాధితులకు సహాయార్థం 1870 కేజీల బియ్యం సహాయం అందించటం సంతోష దాయకం అన్నారు. బ్యాంకు మేనేజర్ లు మురళీ కృష్ణ, రత్నజ్యోతి ,మానస బాపట్ల ఏరియా కో ఆర్డినేటర్ ఉసురుపాటి సుబ్బారావు జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి మండపార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ, ఉపసర్పంచ్ పఠాన్, సి.సి శివకోటేశ్వర రావు, అకౌంటెంట్ లక్ష్మీ, వీఓ.ఏ లు శివపార్వతి, మార్తమ్మ,మంజుల,లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా చవితి వేడుకలు

విశాలాంధ్ర - బల్లికురవ : వినాయక చవితి పర్వదిన పుష్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో భారీ గణనాథుడు విగ్రహాల ఏర్పాటు చేసి ప్రత్యేక మండపాలలో రంగు రంగుల పూలు, విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గణేష్ మండపాల వద్ద సాయంత్రం వేళ భజనలు,పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది.మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై జివి చౌదరి మాట్లాడుతూ కమిటీ నిర్వాహకులు మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని అన్నారు.విగ్రహాలు నిమగ్నానికి తరలించేటప్పుడు ముసలి వారిని,పిల్లలను చెరువులు నీటి కుంటల వద్దకు తీసుకెళ్లరాదని సూచించారు.విగ్రహాలు నిమగ్నానికి తీసుకెళ్లినప్పుడు చెరువులు, వాగులు,కుంటల్లో ఎవరు నీటిలో దిగకుండా విగ్రహాలను నిమగ్నం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వాడవాడలా వెలసిన గణనాథుడు

విశాలాంధ్ర - యద్దనపూడి : వినాయక చవితి పర్వదిన పుష్కరించుకొని మండల పరిధిలోని యద్దనపూడి యనమదల చింతపల్లిపాడు అనంతవరం, వింజనంపాడు చిలుకూరి వారి పాలెం, పూనూరు, గన్నవరం, పోలూరు గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో వాడవాడలా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి, మండపాలు, విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని 9 రోజులు నిర్వహించి నిమజ్జనం జరుగుతుందని, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజారావు ఆధ్వర్యంలో 5000 మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారంతో విజయ వంతంగా పూర్తి చేశామని తెలిపారు. కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజా రావు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి ఇంటికి ఆరు నెలలకు కాపు కాసే తైవాన్ జామ మొక్కను మరుప్రోలువారిపాలెం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుదే సుధారాణి,గుదే కవిత,దాసరి మరియమ్మ,కొణతాల దీన,రాజేష్,గుదే కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర - చీరాల : గణనాథుని ఆశీస్సులు చీరాల నియోజకవర్గ ప్రజలపై వుండాలని చీరాల అభివృద్ధిలో విఘ్నాలు లేకుండా తొలగి విజయవంతంగా చీరాల నియోజక వర్గాన్ని అభివృద్ధి జరిగేలా చూడాలని గణనాథుని ప్రార్థించానని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు.ఆదివారం చీరాల పట్టణంలోని పాపరాజుతోట వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద చీరాల శాసనసభ్యులు ముద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని మధ్యలో వస్తున్న విఘ్నాలు తొలగి పోవాలని గణేషుని ప్రార్థించానన్నారు. వరద వలన విజయవాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో త్వరలోనే మామూలు స్థితికి విజయవాడ వస్తుందన్నారు. గణేషుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు కోరినట్లు చీరాలను అభివృద్ధి పథంలో నడుపుతా మన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి విచ్చేసిన వేద పండితులు ఎమ్మెల్యే మాలకొండయ్యను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పర్యాటకులకు రక్షణగా పోలీసులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పర్యాటకుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి వారి రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చీరాల రూరల్ ఈపురుపాలెం పోలీసు స్టేషన్ ఎస్సై ఎం వి శివకుమార్ తెలిపారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వచ్చిన వరుస సెలవులకు చీరాల మండలం వాడరేవు సముద్ర తీరానికి పర్యాటకులు పోటెత్తారు. ఇతర రాష్ట్రాలనుండి, ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులకు సముద్ర స్నానంపై అవగాహన కల్పించారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, మెరైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం వితరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాలినేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ బాపట్ల, వివేకానంద కాలనీ వాసులు వరద బాధితుల సహాయార్థం వివేకానంద కాలనీలోని మాధవి చౌదరి భవనంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి వివేకానంద కాలనీలో జరిగిన సమావేశంలో చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌కి చెక్కుల ద్వారా సహాయం చేశామని వివేకానంద కాలని అధ్యక్షులు ఎస్.గోపీచంద్ తెలిపారు.బాలినేని మాధవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ రూ. 2 లక్షలు,టి.రాజకుమారి రూ.50 వేలు,ఎల్.శివరామకృష్ణ రూ.50 వేలు చెక్కులు ఎమ్మెల్యే,ఎంపీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జి.ఉమా మహేశ్వరరావు, సెక్రటరీ డాక్టర్ ఎన్.ఆర్.కె మూర్తి,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె అన్న క్యాంటీన్‌కు రూ.31,500 విరాళం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణానికి చెందిన దివంగత ప్రముఖ డాక్టర్ కుడితిపూడి రాజేశ్వరరావు జ్ఞాపకార్థం వారి మనవళ్లు డాక్టర్ వల్లభనేని కృష్ణచైతన్య, దుర్గప్రసాద్‌లు పేదలకు అన్నం పెట్టె అన్న క్యాంటిన్ కు రూ. 31,500లవిరాళాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్‌కు ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో అందజేశారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : గుంటూరు అర్బన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతమైన రేపల్లె మండలం పెనుమూడి పల్లెపాలెం లో దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, సమ్మెట కోటేశ్వరరావు, దాసరి వెంకటరావు, చెన్ను శ్రీనివాసరావు, పామర్తి సాంబశివరావు, జాలది శ్రీనివాసరావు. తదితరులు పాల్గొని పంపిణీ చేశారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ముంపుకు గురైన రేపల్లె రూరల్ మండలం బొబ్బర్లంక గ్రామంలో వరద బాధితులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వర్ బాబు ఆదివారం తెలిపారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మట్టుపల్లి సుబ్బా రావు, అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వర బాబు, ప్రధాన కార్యదర్శి తడికిమళ్ళ బలరామ, శ్రీను బాబు (బాలు) కోశాధికారి తూనుగుంట్ల రాజేష్, ఆర్యవైశ్య సంఘ నాయకులు సుగ్గుల సుదర్శనం, వేముల శ్రీనివాసరావు, కే పూర్ణచంద్రరావు, సత్యనారాయణ, కోటేశ్వరరావు, రాజేష్, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

సత్యం మృతి టీడీపీకి తీరనిలోటు

- మంత్రి గొట్టిపాటి సంతాపం

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల తెలుగుదేశంపార్టీ మాజీ అధ్యక్షుడు, బల్లికురవ మాజీ సర్పంచ్ పావులూరి సత్యనారాయణ శనివారం మృతి చెందారు. సత్యనారాయణ మృతిపట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంతాపం తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన సత్యం మృతి బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పశువులకు దాణా పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వరద బాధితుల సహాయార్థం మూగ జీవలైన పశువులకు ఆహార నిమిత్తం కలెక్టర్ జె.వెంకట మురళి విజ్ఞప్తి మేరకు రైస్ మిల్లర్స్ జిల్లా అసోసియేషన్ రూ.12 లక్షల తౌడును కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి ముంపు ప్రాంతాలకు ఆదివారం పంపించామని రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు బివి.రత్న గుప్తా తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల తాలూకా అధ్యక్షులు కోళ్లపూడి శివరాం ప్రసాద్,తటపర్తి సత్యనారాయణ, జి.వి ఆంజనేయులు,తాళ్లూరి రామకృష్ణ,ఊటు కూరి వెంకటేశ్వర్లు,బొలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పంప్ బాయ్ నిజాయితీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మధ్య ప్రదేశ్‌కు చెందిన వికాస్ సాహు అను అతను శ్రీశైలం దైవ దర్శనానికి వచ్చి తిరుగు ప్రయాణంలో తన బ్యాగ్‌ను దోర్నాలలోని పెట్రోల్ బంకు వద్ద తన కారుకు పెట్రోల్ కొట్టించుకొనే క్రమంలో నందు మర్చిపోయి వెళ్ళినట్లు, సదరు బ్యాగ్ నందు మొబైల్ మరియు తన ఏటీఎం, ఐడెంటీ కార్డులు ఉన్నట్లు, సదరు బ్యాగ్‌ను గమనించిన పెట్రోల్ బంకు నందు పనిచేస్తున్న వెంకటేష్ అనునతను గమనించి దోర్నాల పోలీస్ స్టేషన్ నందు ఉన్న ఎర్రగొండపాలెం సీఐ ప్రభాకర్ రావుకి అందించగా ప్రభాకర్ రావు వెంకటేష్ నిజాయితీని అభినందించి మధ్య ప్రదేశ్‌కు చెందిన వికాస్ సాహుకు ఫోన్ చేసి మాట్లాడి, అడ్రస్ తెలుసుకొని, అతనికి కొరియర్ ద్వార పంపుటకు చర్యలు తీసుకున్నారు.

ఉచితంగా హోమియో మందులు పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలోని పెదఇర్లపాడు దళిత కాలనీలో ఆదివారం ఉచితంగా హోమియో మందులను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హోమియో వైద్య విద్యార్థి ధ్యాన్ చంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చే చికెన్ గున్యా, డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల రాకుండా ముందస్తుగా జాగ్రత్త కోసం మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.తొలకరి జల్లులు కురుస్తుండడంతో పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా ఉండటమే తీవ్రమైన జ్వరాలు రావటానికి కారణమన్నారు. వర్షాలు పడి చెత్తాచెదారం రోడ్లమీదికి కొట్టుకువచ్చి ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండటంతో అక్కడ దోమలు ఈగలు వృద్ధి చెంది ప్రజలపై దాడి చేయడం వలన వారం రోజుల నుండి పదిరోజుల్లోపు జ్వరము చలి కీళ్లనొప్పులు ఒళ్ళునొప్పులు శరీరం మొత్తం దద్దుర్లు వస్తున్నాయన్నారు. ప్రజలు గమనించి మందులు వాడటం కంటే ముందుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పెదఇర్లపాడులోని పాములవారికాలనీ దివాకరపురంలో కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోటపాటి బ్రహ్మయ్య శీలం సుదర్శనం పోలినేనిమాల్యాద్రి దమ్ము వెంకటేశ్వర్లు జీ ఏసుదాసు అత్యాల మోషే తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని గంగదొనకుండా గ్రామములో విద్యుత్ లో ఓల్టేజి సమస్యను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ఆదేశాలతో ఆదివారం విద్యుత్ అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించి సమస్య లేకుండా చేసామని మండల విద్యుత్తు ఏఈ సుబ్బారెడ్డి తెలిపారు గ్రామాలలో విద్యుత్ సమస్యపై ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి మా వంతు సహకారం చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

'మీ కోసం' రద్దు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే " మీకోసం " కార్యక్రమాన్ని ఈనెల తొమ్మిదవ తేదీ సోమవారం నాడు తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రకటించారు. వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది విజయవాడ వెళ్లారని, ఈ నేపథ్యంలో " మీకోసం " కార్యక్రమాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

చెరువులో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని రంగారావు చెరువు నీటిలో గుర్తుతెలియని మృతదేహాన్ని వాకింగ్ ట్రాక్ మీద నడుచుకుంటూ వెళుతున్నటువంటి స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం తెలియజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

వరద బాధితులకు బాసటగా ప్రభుత్వం

జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర - చీరాల : గత ఎనిమిది రోజులుగా బుడమేరు వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తూ సహాయ, సహకారాలను అందించడంలో విజయవంత మైందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అన్నారు. ఆదివారం చీరాల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైకాపా బురద జల్లే రాజకీయాలు మానుకుని సహాయ కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఈ వరదలలో 33 మంది మరణించారని, 275 పశువులు,60 వేల కోళ్ళు,4 వేల కిలోమీటర్ల రహదారులు దాదాపు లక్ష 90 వేల హెక్టార్ల వ్యవసాయ పంటలు నాశనం అయ్యాయన్నారు. వరద బాధితుల సహాయార్థం ఆధునిక టెక్నాలజీ అయిన డ్రోన్లు, హెలికాప్టర్లు, ఫైర్ ఇంజన్లు, జెసిబిలు, ట్రాక్టర్లను ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన బాధితుల కుటుంబాలకు తోడ్పాటును అందించారన్నారు. సినీ రంగ ప్రముఖులు, వ్యాపార వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు,ఉద్యోగ బృందాలు మానవత దృక్పథంతో దాతృత్వాన్ని వెల్లడించారని తెలిపారు. భారత ఆర్మీ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్,గజ ఈతగాళ్ళ సేవలు మరువలేమన్నారు.అతి స్వల్ప కాలంలోనే బుడమేరుపైన ఉన్న గండ్లన్నిటిని పూడ్చి వరద నివారణకు తోడ్పడ్డారన్నారు.గత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2020 సెప్టెంబర్ 8న 198 సాగునీటి పనులను రద్దు చేసిందని, పులిచింతల,గుండ్లకమ్మ, అన్నమయ్య ప్రాజెక్టులలో కొట్టుకుపోయిన గేట్లను పునరుద్ధరించలేదని,నీటి కాలువలకు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదని, బుడమేరు ప్రధాన కాలువ లకు కూడా ఇలాంటి మరమ్మత్తులు చెయ్యలేదని, కట్టలను బలోపేతం చేయలేదన్నారు.లంక గ్రామాలలో వేలాదిమంది రైతులు పంటలను కోల్పోయి అనాథలుగా మారారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటుచేసి రాష్ట్రంలోని 26 జిల్లాలలో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరారు.

కొల్లేరు సరస్సు ఆక్రమణలను తొలగించడం ద్వారా బుడమేరు నీటి ప్రవాహం వేగంగా పయనిస్తుందన్నారు. బుడమేరు వరదలలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులను దత్తత తీసుకుని వారి విద్యను కొనసాగించే బాధ్యతను జన చైతన్య వేదిక తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు ఎ నాగ వీరభద్రా చారి,రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి,రిటైర్డ్ ఏసిపి కట్టా రాజ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా టీచర్స్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు ఎపిపియుఎస్ఎంఎ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్స్ అవార్డు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ భారతదేశంలో గురువును దేవుడుతో సమానంగా గౌరవిస్తారు,అందులో చదువు చెప్పే ఉపాధ్యాయులు దేవుళ్ళు అంటారు దేశ భవిష్యత్తు నిర్మించడంలో విద్యార్థులే కీలకం ,కానీ వారిని దేశం కోసం అన్ని రకాలుగా సిద్ధం చేసేది గురువులు,మన విజయానికి తల్లిదండ్రులు ఎంత కృషి చేస్తారో అంతకంటే ఎక్కువ గురువుల కృషి చేస్తారు. మనం చేసే ప్రతి అడుగులో ఏది మంచి ఏది చెడు వంటి విషయాలు చెప్పి మనల్ని సరైన మార్గంలో నడిపిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు, ఉమ్మడి జిల్లా లోని వివిధ స్కూల్స్ కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

ఘనంగా 'భవిత కోసం బాలోత్సవం'

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో డాక్టర్ గరికపాటి రాజారావు 61వ వర్ధంతిని పురస్కరించుకొని ఒంగోలులోని ఎన్టీఆర్ కళా క్షేత్రం ఆవరణములో భవిత కోసం బాలోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రజా కళావేదిక కార్యదర్శి బెల్లంపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో బాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కళ్లకు కట్టినట్టుగా బాల కళాకారులు చేత కళారూపాలు ప్రదర్శించారు. సమాజంలో అంతరించిపోతున్న గ్రామీణ కళా రూపాలైన జానపద కళల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే భవిష్యత్తు కోసం బాలలు అనుసరించాల్సిన మార్గాలు గురించి అతిథులు తమ ప్రసంగాలలో వివరించారు. ప్రపంచాన్ని కబలిస్తున్న సాంకృతిక విష సంస్కృతి నుండి నేటి బాలలను ఎలా కాపాడుకోవాలో తెలిపారు. నేటి బాలలే రేపటి సమాజ నిర్మాతలని తెలిపారు. చిన్నారులు నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా అద్దంకి ప్రాంతంలో గత మూడు దశాబ్దాలుగా పేదలకు వైద్య సేవలు అందిస్తున్న క్రాంతి నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు కు, రాష్ట్రంలో ఎంతోమంది కళాకారులను తీర్చి దిద్దిన క్లాసికల్, కూచిపూడి నృత్యాలు, అభ్యుదయ భావాలు కలిగిన దేశభక్తి గీతాలకు డాన్స్ నేర్పిన డాన్స్ టీచర్ చింతపల్లి సుబ్బలక్ష్మి అతిథుల చేతిల మీదగా ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖ మెజిషియన్ బి వీ రామన్ మ్యాజిక్ షో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎంఆర్ గోల్డ్‌అండ్ డైమండ్స్ షోరూం అధినేత బొమ్మిశెట్టి శంకరరావు, బొమ్మరిల్లు అనాథ ఆశ్రమం నిర్వాహకులు పి రాజ్యలక్ష్మి, టి యల్ కాంతారావు, ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట్రావు, ప్రముఖ కవి కూర మాటి పున్నారావు, అద్దంకి టీడీపీ సీనియర్ నాయకులు జాగర్లమూడి వీరాంజనేయులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో ఘనంగా ఋషి పంచమి వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : భట్టిప్రోలు బ్రహ్మ విద్యాశ్రమం సాధన మండలి వారి ఆధ్వర్యంలో ఋషి పంచమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికపరంగా ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఏడుగురును ఎంపిక చేసి వారిని సప్త ఋషులుగా భావించి షోడశోపచార పూజలు నిర్వహించి సత్కరించి, వారి సందేశాలను భక్తులు విన్నవించారు. పరమాత్ముడు ఉన్నాడని ప్రజలు నమ్మితే దేశ శాంతికి దోహదపడుతుందన్నారు. భగవంతుడు చెప్పిన సూక్తులు అనే భక్తులకు అందజేయడమే ఋషి పంచమ వేడుకల్లో భాగమన్నారు. ఈ వేడుకలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చాతుర్మాస్య దీక్షలో నాలుగు నెలల్లో ఈ కార్యక్రమాల్లో భాగంగా ఋషి పంచమి నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి తెలియజేశారు.

పోతురాజు కాలువను ఆధునీకరించాలి

మారెళ్ళ సుబ్బారావు డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరానికి ఉత్తరం వైపు ఉన్న పోతురాజు కాలువ ఆధునికరించాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ డిమాండ్ చేస్తుంది. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం పోతురాజు కాలువను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పోతురాజు కాలువ ఆక్రమణలకు గురై చెత్తా చెదారాలు మొక్కలతో నిండి డంపింగ్ యార్డ్‌గా మారింది. ఒంగోలు నగరంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు నగరంలోని రోడ్లన్నీ జలమయి వర్షపు నీరు షాపులు ఇండ్ల లోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు పోతురాజు కాలువను పూడిక తీసి ఆధునికరిస్తే వర్షపు నీరు పోతురాజు కాలువలోకి పోయి నగరం జలమయి కాకుండా ఉంటుంది. గత ప్రభుత్వం పోతురాజు కాలువ పనులను ప్రారంభించి పూర్తిగా కాకుండా నిలిపివేశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పోతురాజు కాలువను ఆధునీకరించాలని నగర ప్రజలు కోరుతున్నారు. సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు మాట్లాడుతూ నగరంలోని ప్రజలు ఇల్లు శుభ్రంగా పెట్టుకుంటారు చెత్త కాలవలో వేస్తున్నారు కొందరు కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు దీనివలన వర్షం వచ్చినప్పుడు కాలువలు షీల్డ్ పేరుకుపోయి రోడ్లమీదకి వర్షపు నీరు వస్తుంది మున్సిపల్ అధికారులు చెత్త వేయకుండా ఇంటి యజమానులకు చైతన్యం చేయాలని కోరారు. పోతురాజు కాలువలో చెత్త పేరుకుపోయి మురికి దుర్గంధం వలన ఈగలు దోమలు వలన ప్రజలు విరోచనాలు విష జ్వరాలు పాలవుతున్నారు. దోమలు ఉత్పత్తి కేంద్రంగా పోతురాజు కాలువ మారింది. దోమల వలన మలేరియా టైఫాయిడ్ చికెన్ గునియా వ్యాధులు వ్యాపించి రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పోతురాజు కాలువ బహుళ ప్రయోజనకరంగా ఆధునికరించాలని కాలువపై రెండు ప్రక్కల రోడ్లు నిర్మించి ఆ ప్రాంతం అభివృద్ధికి తోపాటు నగరంలోని ట్రాఫిక్ రద్దీ తగ్గటానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులు పోతురాజు మీద దృష్టి పెట్టి తగిన నిధులు తెప్పించి ఆధునికరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దన్నారపు మస్తానావు. బి. పాండు. సముద్రాలు తదితరులు పాల్గొన్నారు.

పులిహోర ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు తరలింపు

విశాలాంధ్ర-ఒంగోలు : వరద ప్రభావిత ప్రజలకు అందించడం కోసం పంచాయతీరాజ్ విభాగం తరపున పదివేల పులిహోర ప్యాకెట్లు, తాగునీరు బాటిళ్లను ఆదివారం కూడా ఒంగోలు నుంచి విజయవాడ పంపించినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఉషారాణి తెలిపారు. తమ శాఖలోని ఉద్యోగుల సహకారంతోపాటు దాతలు ఇచ్చిన విరాళాలతో వీటిని అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఆహార ప్యాకెట్లతో వెళ్తున్న వాహనానికి ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా వీడ్కోలు పలికారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు అందుకున్న నారాయణరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతిలోని మహతి ఆడిటోరియం నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద సమాజానికి ఉపయోగపడే ఉత్తమమైన సేవలు అందిస్తున్న వారికి అవార్డ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అవార్డు అందుకోవడం జరిగింది. గత 30 సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి నిరంతర సేవకు గుర్తింపుగా గురువులకే గురువు అనిపించుకున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుమీద అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని ఆర్ట్ ఆఫ్ టీచర్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలియజేశారు. అవార్డు అందజేసినందుకు హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజనమ్మకు కృతజ్ఞతలు తెలిపారు అవార్డు అందుకున్నందుకు స్నేహితులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అభిమానులు నారాయణరెడ్డి ని అభినందించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ ఛాన్సర్ సిహెచ్ అప్పారావు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ మునయ్య, ఖాదర్ భాషా, విజిత, లక్ష్మీనారాయణ, యోగేష్ బాబు, రామ్ కుమార్ పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గుంటూరు, బాపట్ల జిల్లాల వరద ప్రభావిత బాధిత గ్రామాల ప్రజలకు రోటరీ నిత్యవసర సరుకులు కిట్స్ ఉచిత పంపిణీ చేశామని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త పేర్కొన్నారు.ఆర్గనైజింగ్ క్లబ్ రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ,స్పాన్సర్ క్లబ్,రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంలో ఎస్సీ,బీసీ కాలనీలలో 274 నిత్యవసర కిట్స్ పంపిణీ చేశామని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సెక్రెటరీ వేజండ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రోటరీ సభ్యులు శంకర్ శెట్టి రమేష్ బాబు,రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో స్థానిక రిజిస్ట్రార్ ఆఫీసు ప్రక్కన నూనె కొట్టు ముందు పర్యావరణ పరిరక్షణ కొరకు 1200 మట్టి వినాయక ప్రతిమలను ఉచితముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్, పోలుదాసు రామకృష్ణ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఊరేగింపులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పట్టణంలో ఆదివారం సాయంత్రం వినాయక నిమజ్జనం నానికి వినాయక గ్రహాలను ట్రాక్టర్ పైకి ఎక్కించి డప్పులు, డీజే లు, వివిధ దేవతా కృతుల్లో దేవతల డ్యాన్సులు, యువత డ్యాన్సులతో, పట్టణం మారుమోగిపోయింది. ఈ ఊరేగింపు కార్యక్రమాలతో ప్రారంభమైన నిమజ్జనానికి ఎలాంటి దుస్ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తదుపరి ఇసుకపల్లి నుండి పెనుమూడి వరకు వరుసనే డాక్టర్లపై వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డి.ఎస్.పి మురళీకృష్ణ, సిఐలు మల్లికార్జునరావు, సాంబశివరావు, ఎస్ఐ హరిబాబు ఎస్ఐ మస్తానావు, ఏఎస్ఐ రాంబాబు, పోలీస్ సిబ్బంది ఈ నిమజ్జనం కార్యక్రమంలో ఉన్నారు.

విశాలాంధ్ర-కంభం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కంభంలో వినాయక నిమజ్జన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కంభం పట్టణ చుట్టుపక్కల ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కంభం ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె రామకోటయ్య, ఎస్సై బి నరసింహారావు పటిష్టమైన బందోబస్ ఏర్పాటు చేశారు.

ఈఓపీఆర్డీని పరామర్శించిన బిక్షాలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలిగండ్ల మండలానికి చెందిన (ఈఓపీఆర్డి) తాతపూడి సుకుమార్ ఈ మధ్యకాలంలో కంటి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి పొందుతున్నారు సమాచారం తెలుసుకొని ఆదివారం ఆయన గృహమునకు పరామర్శించడానికి పోయిన మాదిగ ఉద్యోగుల సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ, ప్రకాశం జిల్లా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజాక్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి మోషే,కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు ముప్పవరపు ప్రేమ్ కుమార్ మాదిగ, కనిగిరి నియోజకవర్గ నాయకులు శ్రీ లక్కి పోగు ఆంటోనీ మాదిగ, కొక్కిలిగడ్డ ప్రభాకర్ రావు, మంచాల శ్రీనివాసరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గౌడ విజయకుమార్ మొదలైన ఎంఈఎఫ్ నాయకులు పరామర్శించటం జరిగినది వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ అను బంధ సంఘాలకు తాను ఎనలేని సేవ చేసినారని ఆయన ఆరోగ్యము త్వరలో కోల్కోవాలని ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ అనుబంధ సంఘాల వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ తరపున ఆ దేవునికి ప్రార్థిస్తున్నాం అని వారన్నారు.

పీసీపల్లి ఇన్‌ఛార్జి ఎస్ఐగా జి.కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండల ఇన్చార్జి ఎస్ఐగా జి కోటయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన టి రమేష్ బాబు గత నెలలో మద్దిపూడి మండలానికి బదిలీ కావడంతో ఇప్పటివరకు ఎవరిని ఎస్ఐగా నియమించలేదు. శనివారం ఇంచార్జి ఎస్ఐగా కోటయ్య బాధ్యతలు స్వీకరించారు.

వరద బాధితులకు అంతటా భరోసా

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు మండల కార్యదర్శి 'గద్దల రవి బి ఒంగోలు మండల పరిధిలో పున్న ఉలిచి. కరవది 'గ్రామ ప్రజలు విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకువస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనాలని గద్దల రవి అన్నారు. శనివారం రోజున సిపిఐ రాష్ట్ర పిలుపు ఆదేశానుసారం బి ఉలిచి గ్రామం కరవది గానుల నందు వరద బాధితుల సహాయార్థం వసూల కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి 'అద్దంకి లెనిన్ బాబు 'వ్యవసాయ కార్మిక సంఘం ఒంగోలు మండల అధ్యక్షులు' గద్దె సుబ్బారావు 'కరవది సీపీఐ గ్రామ కార్యదర్శి 'కదవది హనుమంతరావు బి.గద్దల సాంసన్ శ్రీను బి భుజంగరావు మూర్తి. సుబ్బయ్య బి.సుధాకర్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో శనివారం ఘనంగా వినాయకచవితి వేడుకలను అధ్యాపకులు, విద్యార్థులు నిర్వహించారు. కళాశాలలో బొజ్జ గణపయ్యకు పంచామృత అభిషేకం, విశేష అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్యంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం లోని గవినివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, మట్టి నమూనా పరీక్ష కార్డుల సిఫార్సుల ప్రకారం సమతుల ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ శాస్త్రవేత్తల సిఫార్సుల ప్రకారము ఎరువులు వేసి సాగు ఖర్చు తగ్గించుకొని నాణ్యమైన అధిక దిగుబడి పొందాలని అన్నారు. రైతులు విత్తనశుద్ధి పాటించాలన్నారు. వరి ఎదబెట్టటం, నాట్లు వేయటం వంటి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. వరి పైరును ఆశించే పురుగుల, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలిపారు. వరి వంగడాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణా సంస్థ డిడీఏ ఎం విజయనిర్మల పాల్గొన్నారు.

ఏపీ జూనియర్ పురుషుల హాకీ జట్టు మేనేజర్‌గా రవికుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పిఈటిగా పనిచేస్తున్న తిరుమలశెట్టి రవికుమార్ ఏపీ జూనియర్ పురుషుల హాకీ జట్టు మేనేజర్‌గా నియమితులైనట్లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 9వ తేదీ నుండి 19వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో నిర్వహించే 14వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొని ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు రవికుమార్ మేనేజర్ గా వ్యవహరించనున్నారు.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్.149/2020

బండి లక్ష్మిరెడ్డి - వాది

Vs

1. దొడ్డా వెంకటేశ్వర్‌రెడ్డి డైడ్ బై L.R.S.
2. దొడ్డా సుబ్బమ్మ & అదర్స్ - ప్రతివాదులు

టు,

డి2 : దొడ్డా సుబ్బమ్మ, 50 సం॥లు, భర్త దొడ్డా వెంకటేశ్వర్‌రెడ్డి
డి3 : దొడ్డా సుధారాణి, 27 సం॥లు, తండ్రి లేటు దొడ్డా వెంకటేశ్వర్‌రెడ్డి
డి4 : దొడ్డా మణికంఠరెడ్డి, 22 సం॥లు, తండ్రి లేటు వెంకటేశ్వర్‌రెడ్డి
పై ముగ్గురిది డోర్ నెం. 1/203-ఎ- 185-ఇ-5, విద్యానగర్, రెండవ లైన్, తర్లుపాడు రోడ్డు, మార్కాపురం.

పై నెంబరు వాది దావా పరిహారం నిమిత్తం దావా దాఖలు చేసియుండి అందులో మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపినను మీకు చేరనందున, కోర్టువారు మీ నోటీసు నిమిత్తము పత్రికా ముఖముగా తెలియపర్చమని ఉత్తర్వులు పాటించియున్నారు. కావున మీరు హాజరు అగుటకు నోటీసు నిమిత్తము కోర్టువారు **ది.12-09-2024వ తేదీకి** వాయిదా వేసియున్నారు. సదరు **తేదీ ఉదయం 10.30గం॥లకు** మీరుగాని, మీ తరపు వకీలు ద్వారాగాని పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

సయ్యద్ జావీద్ అన్వర్, అడ్వకేట్, మార్కాపురం. సెల్ : 9440211015.
తేది : 08-09-2024, మార్కాపురం

వరద బాధితులకు ఆహారం తరలింపు

వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : వరద ప్రభావిత ప్రజలకు అందించడం కోసం పంచాయతీరాజ్ విభాగం తరపున పదివేల పులిహోర ప్యాకెట్లు, తాగునీరు బాటిళ్ళను ఆదివారం కూడా ఒంగోలు నుంచి విజయవాడ పంపించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి తెలిపారు. తమ శాఖలోని ఉద్యోగుల సహకారంతోపాటు దాతలు ఇచ్చిన విరాళాలతో వీటిని అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఆహార ప్యాకెట్లతో వెళ్తున్న వాహనానికి ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వీడ్కోలు పలికారు.

వరద బాధితులకు సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-ఒంగోలు : సి.పి.ఐ. ఒంగోలు మండల కార్యదర్శి 'గద్దల రవి బి ఒంగోలు మండల పరిధిలో వున్న ఉలిచి. కరవది 'గ్రామ ప్రజలు విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకువస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనాలని గద్దల రవి అన్నారు. సిపిఐ రాష్ట్ర పిలుపు ఆదేశానుసారం బి.ఉలిచి, కరవది వరద బాధితుల సహాయార్థం వసూలుకార్యక్రమం జరిగినది. సిపిఐ మండల సహాయ కార్యదర్శి 'అద్దంకి లెనిన్ బాబు, 'వ్యవసాయ కార్మిక సంఘం ఒంగోలు మండల అధ్యక్షులు' గద్దె సుబ్బారావు,'కరవది సిపిఐ గ్రామ కార్యదర్శి 'కదవది హనుమంతరావు, గద్దల సాంసన్, 'శ్రీను బి భుజంగరావు మూర్తి. సుబ్బయ్య, బి సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పర్యావరణ పరిరక్షకుడు పరిటాల సురేష్ అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో ఆదివారం గ్రామస్తులకు మొక్కలు పంచారు. ఆయన మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత ,పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీను, కొండలు వెంకటరావు, జడ్సన్ పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలిగండ్ల మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అహరోన్‌ని మర్యాదపూర్వకంగా మండల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు కొండు విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజ్, ముఖ్య నాయకులు చెంచి రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, కేసరి రమణారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, తొగట సుబ్రహ్మణ్యం, ఎస్సైని ఆదివారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా వినాయక చవితి

- జిల్లా వ్యాప్తంగా విగ్రహాల ఏర్పాటు
- వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పూజలు, అన్నదానాలు

విశాలాంధ్ర- ఒంగోలు : వినాయక చవితి పండగను జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధానమైన కూడళ్లుగా పాటు, ప్రతి గొంది సందులలో పందిళ్లు ఏర్పాటు చేసి, పలు రూపాలలోని గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణేశుని స్తుతిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు మరియు 38వ డివిజన్‌లోని శ్రీనివాస్ కాలనీ నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు వద్ద ప్రత్యేక పూజలు చేసి, అనంతరం తీర్థ ప్రసాదాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు దంపతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణనాథుడు ప్రజలకు సుఖ శాంతులను అందించాలని, విఘ్నాలకు అధిపతి ప్రజలందరినీ విఘ్నాలను అధిగమించే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. సిద్ధి వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, ఒంగోలు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఏర్పాటుచేసిన గణేశుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆదివారం ఒంగోలులోని 20వ డివిజన్ పరిధిలో జయరాం థియేటర్ వద్ద వినాయకుని దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల దంపతులకు పాల్గొని అన్నదానం చేశారు. 38వ డివిజన్ పరిధిలోని సమతానికి ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు ఆర్టీసీ బస్సులను శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.అనంతరం ఆయన బస్సు ఎక్కి కొద్దిసేపు బస్సును నడిపి అందరిని ఉత్సాహపరిచాడు. ఆయన మాట్లాడుతూ 1977 సం.లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు నాలుగు నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగిందన్నారు.గతంలో 84 బస్సులు ఉన్న గిద్దలూరు డిపోకు ప్రస్తుతం 73 బస్సులే ఉన్నాయన్నారు.గతంలో జిల్లాలో రెండవ స్థానంలో ఉన్న గిద్దలూరు డిపో ప్రస్తుతం వెనకబడిందని అన్నారు.చంద్రబాబు నేతృత్వంలో

కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన భరోసానిచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులతో డిపో మేనేజర్ తో కలిసి గిద్దలూరు డిపోను అభివృద్ధి చేస్తామన్నారు.గత ప్రభుత్వం కేవలం ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు.అనంతరం గిద్దలూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ డిపో ఆవరణలో మొక్కను నాటారు.త్వరలోనే గిద్దలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపోను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల చంద్రశేఖర్,నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య,మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి,సయ్యద్ శానేశావలి,పట్టణ కౌన్సిలర్లు,ఆర్టీసీ యూనియన్ నాయకులు చక్రపాణి యాదవ్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం

ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభలో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో రాచర్ల, కొమరోలు, గిద్దలూరు మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల

అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మూడు మండలాలకు చెందిన ఉద్యోగులు మేళతాళాలతో, పూలమాల శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. అనంతరం ఆత్మీయ సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులను నట్టేట ముంచారని,ఇచ్చిన హామీలను నెరవేర్చగా పోగా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. విద్యా విలీనం పేరుతో గ్రామాల్లోని చిన్నారులకు విద్యను దూరం చేశారని, కరోనా సమయంలో ఉపాధ్యాయులను ప్రభుత్వం మద్యం షాపుల వద్ద నియమించి వారిని అగౌరవ పరిచారని, వైసీపీ పాలకుల అరాచక పాలనకు విసుగెత్తిన ప్రభుత్వ ఉద్యోగులు సంఘటితంగా పోరాడి 2024 ఎన్నికల్లో వైసీపీ పాలకులను ఇంటికి సాగనంపారని, రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఎన్డీయే కూటమి విజయంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని వారందరికీ మద్దతు మరువలేనిదని ఎన్డీయే కూటమి గెలుపు వారందరికీ అంకితం అన్నారు.

గిద్దలూరు నియోజకవర్గంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గత పాలనలో జరిగిన నష్టాలను అధిగమిస్తామని, విద్యారంగాన్ని ముందంజలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు.అనంతరం ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేను మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, రాచర్ల, గిద్దలూరు, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు కటికే యోగానంద్, మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు,టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, మండల ఎం.ఈ.ఓ లు,ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.